# వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
ఆదివారం 10.05.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110


# బండికి ట్రబుల్

## కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు





## ప్రధాని పర్యటన వేళ చిక్కుల్లో సంజయ్

- ఉజ్వల భవిష్యత్‌కు సన్ స్ట్రోక్
- ఆదిలోనే కట్టడి చేస్తే బాగుండేది
- ప్రధాని మోడీ పర్యటనలో బండిని పక్కనపెడతారా?
- ఇరకాటంలో కమలనాథులు
- మౌనంగా ప్రధాన మీడియా
- ప్రేక్షకపాత్రలో అధికార పక్షం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన వేళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనూహ్యంగా చిక్కుల్లో చిక్కారు.తన కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదుకావడంతో బండికి తలనొప్పిగా మారింది.తెలంగాణ బీజేపీలో బలమైన నాయకుడిగా, జనాల్లో మంచి ఆదరణ ఉన్న బండి సంజయ్ తన కుమారుడి వ్యవహారంలో మాత్రం సర్వత్రా విమర్శలపాలవుతున్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సందర్భంలో ముఖ్యమంత్రిగా బండికే మొదటి ప్రాధాన్యత ఉంటుందనే చర్చ జనాల్లో జోరుగా నడుస్తున్న వేళ కుమారుడు ఓ మైనర్‌ని ప్రేమ పేరుతో మోసం చేశాడని పోక్సో కేసు నమోదవ్వడం బండికి రాజకీయంగా తీరని నష్టమే.


వివరాలు 8లో


# తమిళ ఉత్కంఠకు తెర

## విజయ్‌కి చిక్కిన ఎమ్మెల్యేల సంఖ్యా బలం.. ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అర్లేకర్ అనుమతి

### నేడు ఉదయం 10 గంటలకు సీఎంగా 'దళపతి' ప్రమాణం

- విజయ్.. క్యాబినెట్‌లో తొమ్మిది మంది
- కాంగ్రెస్‌కు పెద్దపీట..3 మంత్రి పదవులు


వివరాలు 7లో




తమిళనాడులో రాజకీయ ఉత్కంఠకు ఎట్టకేలకు శనివారం తెర పడింది. టీవీకే అధినేత విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలియచేస్తూ లేఖలు అందచేయడంతో ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయింది. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమిళగ వెట్రి కళగం(టీవీకే) శాసనసభా పక్ష నేత విజయ్‌కు రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ శనివారం ఆమోదం తెలిపారు. దీంతో ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. వివిధ పార్టీల నుంచి పొందిన సంతకాలతో కూడిన మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు సమర్పించడంతో ఐదు రోజులుగా సాగుతున్న హైడ్రామాకు ఎండ్ కార్డ్ పడింది.

# నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోదీ రాక

## పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ



**హైదరాబాద్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు (ఆదివారం) భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ రేపు మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు , స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి.

# గిల్-సుదర్శన్ షో

- గుజరాత్‌కు వరుసగా నాలుగో విజయం
- దంచికొట్టిన గిల్.. రషీద్ మ్యాజిక్
- 77 పరుగుల తేడాతో ఓడిన రాజస్థాన్




వివరాలు 7లో


# సువేందు అనే నేను..

## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి

**కోల్‌కతా, మే 9:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్ని మిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయ న బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమ తా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు.




స్వాతంత్ర్యం తర్వాత బీజేపీ తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది.. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కొత్త శకం ప్రారంభం కాబోతోంది . నేటితో సోనార్ బంగ్లా రోజులు అధికారికంగా మొదలయ్యాయి.

- సువేందు అధికారి

# బస్టాండ్ ఉంది..
# బస్సులే రావు
# రోడ్ల మీదనే షెల్టర్



**●వలిగొండలో బస్టాండ్ ఉన్నా నిరుపయోగం**

**●నిలువ నీడలేక ప్రయాణీకుల అరిగోస**

**●మండుతున్న ఎండల్లో బస్సుల కోసం ప్రయాణీకుల ఇబ్బందులు**

**●పట్టింపులేని పాలకులు, అధికారులు**

(రాపోలు పవన్ కుమార్)

వాస్తవం : వలిగొండ

పట్టణ కేంద్ర అభివృద్ధిలో భాగమైన ప్రాథమిక సదుపాయాల్లో బస్టాండ్ కూడా ఒకటి.కానీ బస్టాండు ఉండి నిరుపయోగంగా ఉన్నందు వలన ప్రయాణీకులు రోజు రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం ఎదురుచూస్తుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఉద్యోగాలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు మహిళలు వృద్ధులు అందరూ రోడ్డుపైనే నిలబడి వర్షం పడినా ఎండలు మండినా ఎలాంటి ఆశ్రయం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరస్థితి నెలకొంది. రాత్రి సమయంలో కూడాసరైన వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. వాహనాలు వేగంగా వెళ్లే రోడ్డుపై నిలబడటం వల్ల ప్రయాణీకుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయింది.మండలంలోని బస్ స్టాండ్‌ని ఉపయోగంలోకి తీసుకు రావాలని అధికారుల దృష్టికి ప్రజలు చాలాసార్లు తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం. కనీసం ఒక చిన్న తడకలతో తాత్కాలికంగా షెడ్డును నిర్మించి ప్రయాణీకులకు రక్షణ కల్పించాలని వారు వాపోతున్నారు. పట్టణ కేంద్రంలో ప్రయాణికులు ప్రతి రోజు బస్ కోసం ఎదురు చూసే వద్ద కనీసం చలివేంద్ర కేంద్రాలు కూడా నిర్మించలేదు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక నిరుపేదలు నీరు కొనుకొన్ని దప్పిక తీర్చుకునే స్థోమత లేక ఇబ్బందులు పడున్నారు.నీడకోసం దుకాణాల వద్ద సేదతిరాలి అనుకుంటే దుకాణ యజమానులు తమ విక్రయానికి ఇబ్బందిగా ఉంది అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోడ్డు ఇరువైపులా చెట్లు ఉండడంతో చెట్ల కింద ప్రయాణీకులు నిలబడి బస్సు వచ్చినప్పుడు ఎక్కి వెళ్లేవారు. ఇప్పుడు రోడ్డు వెడల్పు నిర్మాణం జరుగుతున్న క్రమంలో చెట్లను నరికి వేయడం వలన ప్రయాణీకులకు ఎక్కడా నీడ లేకుండా పోయింది. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. రోడ్ల విస్తరణ పనులు ఆలస్యం అవ్వడంతో పార్కింగ్ సమస్యలతో పాటు రోడ్డుపైన ఆర్టీసీ బస్సు ఆపి ప్రయాణికులను ఎక్కించుకున్నంత వరకు బస్సు వెనకాల ఎదురుగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ నియంత్రణ లేకుండా పోయింది.ఆర్టీసీ వాళ్లే చొరవ తీసుకొని బస్టాండ్‌ను ఉపయోగంలో తీసుకువస్తే ప్రయాణీకులకు,దుకాణ దారులతో పాటు నిరుద్యోగులకు కూడా బస్ స్టాండ్‌లో చిరు వ్యాపారాలు చేసుకోవడానికి అన్ని విధాలా ప్రయోజనంగా ఉంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న బస్ స్టాండ్



మండుతున్న ఎండలో ప్రయాణీకుల అరిగోస

**మూడు దశాబ్దాలుగా మూగవేదన... వినియోగం లేని బస్టాండ్ కథ**

గత 30 సంవత్సరాలుగా వినియోగం లేకుండా ఉండిపోయిన ఈ బస్టాండ్, కాలగర్భంలో కలిసిపోతూ తన గత వైభవాన్ని గుర్తు చేస్తోంది.నేటి పరిస్థితిలో ఈ బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. గోడలు పగిలిపోవడం, పైకప్పు కూలిపోవడం, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. స్థానికులకు ఇది అసౌకర్యం కలిగించడమే కాకుండా భద్రతా సమస్యగా మారింది. మొత్తానికి, మూడు దశాబ్దాలుగా వినియోగం లేకుండా నిర్లక్ష్యానికి గురైన ఈ బస్టాండ్, అభివృద్ధి పేరుతో పాత నిర్మాణాలు ఎలా మరుగున పడుతున్నాయో చెప్పే ఉదాహరణగా నిలుస్తోంది. ఇకనైనా అధికారులు స్పందించి దీనికి కొత్త జీవం పోయాలని స్థానికులు ఆశిస్తున్నారు.

**వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలి**



మాకు పెద్ద బస్టాండు ఉంది.దానిని ఉపయోగించగకపోవడం వలన రోడ్డు పై 38 - 40 డిగ్రీల ఎండ,వడగాలుల వలన ఎక్కడ నిలబడలేక చలి వేంద్రాలు లేక ప్రతి రోజు వడదెబ్బకు గురి అవుతున్నాం అని అధికారులను,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్ స్టాండ్ ఉపయోగంలోకి వచ్చే విధానంగా చర్యలు తీసుకోవాలి.

**కేతం ఇంద్రరాజు, దాసిరెడ్డిగూడెం**

**ప్రమాదకరంగా ప్రయాణం**



ప్రతి రోజు పట్టణంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది.దీనికి నిరుపయోగంగా పడి ఉన్న బస్ స్టాండ్ ముఖ్య కారణం అని దానిని ఉపయోగంలోకి తీసుకువస్తే అన్ని విధాలా సమస్యలను నియంత్రించవచ్చు.

**బోడ సునీత ,వెంకటాపురం**

**ఆకతాయిలతో ఇబ్బందులు**



బస్ స్టాండ్ నిరూపయోగం వలన దానికి ఎదురుగా రోడ్డు పై ఉన్న మద్యం దుకాణం ముందు ప్రజల కోసం బస్‌ని నిలపడం వలన ప్రజలకు ముఖ్యంగా సమీపంలోని ప్రభుత్వ కళాశాల ఆడపిల్లలకు మద్యం సేవించిన లేదా సేవించడానికి వచ్చిన ఆకతాయిల వలన సమస్యలు ఎదురుకోలేక మరింత ముందుకు వెళ్లలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం.

**నానాచర్ల రమేష్, వలిగొండ**

# లూజు లైన్ల నిర్వహణ లోపమే
# ప్రమాదానికి కారణం

**రాచర్ల గొల్లపల్లి ఘటనపై తీవ్ర ఆగ్రహం**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విద్యుదాఘాత ప్రమాద ఘటనపై రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద స్థలాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, ట్రాన్స్ఫార్మర్‌పై విధులు నిర్వహిస్తున్న హెల్పర్ ధ్యాప లక్ష్మణ్‌కు జరిగిన ప్రమాదం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, విద్యుత్ శాఖ అధికారులతో సమగ్రంగా చర్చించిన హరీష్, ట్రాన్స్ఫార్మర్ సమీపంలో విపరీతంగా పెరిగిన చెట్లు హెచ్‌టీఏ  విద్యుత్ లైన్లను తాకడం వల్ల ఎల్‌టీఏ లైన్లలో రివర్స్ కరెంట్ ప్రవహించి ప్రమాదం సంభవించినట్లు వెల్లడించారు. ఇది సహజ ప్రమాదం కాదని, సంబంధిత శాఖల నిర్లక్ష్యం మరియు నిర్వహణ లోపం వల్ల జరిగిన తీవ్రమైన ఘటన అని మండి పడ్డారు. గ్రామాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, చెట్ల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల అమాయక కార్మికులు ప్రాణాపాయ పరిస్థితులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు హెచ్‌టీఏ, ఎల్‌టీఏ లైన్ల పరిసరాల్లో ఉన్న చెట్లను వెంటనే తొలగించడం, ట్రాన్స్ఫార్మర్ల భద్రతా తనిఖీలు నిర్వహించడం, విద్యుత్ లైన్లను సకాలంలో మరమ్మ తులు చేయడం, భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

# జనగణన స్వీయ గణనపై అవగాహన వాకథాన్

**వాస్తవం : శేరిలింగంపల్లి :**



జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన యొక్క ప్రాముఖ్యతపై పౌరులు , వాకర్లకు అవగాహన కల్పించేందుకు కొకపేట, నార్సింగి సర్కిల్-45 పరిధిలో ఈరోజు వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌లో జోనల్ కమిషనర్ శేర్లింగంపల్లి నారాయణ్ అమిత్ , ఉప కమిషనర్ కృష్ణ మోహన్, ఇతర అధికారులు పాల్గొని స్థానిక నివాసితులతో మమేకమై, స్వీయ గణన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జనగణన ప్రక్రియలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంత అవసరమో తెలియజేశారు. స్వీయ గణన సౌలభ్యం ,ఇంటి వద్ద నుండే మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వివరాలు నమోదు చేసే సౌకర్యాన్ని పౌరులు వినియోగించుకోవాలని, సమయం ఆదా,స్వీయ గణన ద్వారా గణకులు ఇంటికి వచ్చే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఖచ్చితమైన సమాచారం పౌరులు స్వయంగా వివరాలు నమోదు చేయడం వల్ల దోషాలు తగ్గి, ఖచ్చితమైన డేటా సేకరణ జరుగుతుందన్నారు.

# నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి

**బీజేపీ  ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు**

**వాస్తవం : ధర్మారం :**



ధర్మారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద వారం శనివారం రోజు జరిగిన  సమావేశంలో బిజెపి నాయకులు దేవి రాజలింగు మాట్లాడుతూ,  ఆదివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు జరగ బోయే శ్రీ నరేంద్ర మోడీ  బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని బిజెపి శ్రేణులు కార్యకర్తలు అందరూ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని, మన భారత దేశంలో అత్యున్నతమైన వ్యక్తిగా అన్ని దేశాల మన్నన పొందిన  నరేంద్ర మోడీ , తెలంగాణకు ,మొన్న జరిగిన ఐదు రాష్ట్రాలలో ఎన్నికల్లో మూడు రాష్ట్రాలు బీజేపీ గెలుపిచ్చుకున్న సత్తా ప్రధాని నరేంద్ర మోడీది, నేడు జరగబోయే తెలంగాణకు కూడా బీజేపీ రాష్ట్రంలో అధికారం రావాలనే ఉద్దేశంతో  బిజెపి నాయకులు అందరూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మహిళలు ప్రతి ఒక్కరూ మోడీ సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ  కార్యక్రమంలో  మండల సీనియర్ నాయకులు, నాద మల్లేశం, మల్యాల వెంకటేశం, కుంట రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మేడి మల్లేశం, భీమ రమేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి

**బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్**

**వాస్తవం : భూపాలపల్లి**



భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి గెలిచిన తరువాత తెలంగాణకు మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించ తలపెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భూపాలపల్లి జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ సభకు వస్తున్నారని తెలిపారు.

## టేకులపల్లి చెరువు పూడికతీత



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో ఈ వారం రైతు వారంలో భాగంగా చెరువులు,కాలువల్లో పూడికతీత ,కట్టపై కంప చెట్ల తొలగింపు కార్యక్రమం  నారాయణపూర్ గ్రామంలోని టేకులపల్లి చెరువుపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ , గ్రామ సర్పంచ్ దొమ్మటి నర్సయ్య , నీటి పారుదల శాఖ ఏ.ఈ. సద్ది భాస్కర్ రెడ్డి ,నీటి పారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్  బావ్ సింగ్, లస్కార్ రాజు , గ్రామ ముది రాజ్ సంఘ సభ్యులు హాజరయ్యారు.

## సూదిని రాంరెడ్డికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



**వాస్తవం : మాడుగుల**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా నియమితులైన మాడ్గుల వాస్తవ్యులు సూదిని రాంరెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మాడుగుల మండలానికి చెందిన సూదిని రాంరెడ్డికి పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా నియమించినందుకు గాను  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్ కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,ఇర్విన్ గ్రామ ఉపసర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల వెంకటేష్, సయ్యద్ సలీం పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



## చివరి ఆయకట్టు భూములకు

# నీరందించేలా కాలువలు

**ఖరీఫ్‌కు సాగునీటి ప్రణాళికపై చర్చ**

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎంపీ డీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ఏఈ సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని చెరువులు, కాలు వలు, రిజర్వాయర్ల పరిస్థితిపై చర్చించారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు కాలువల్లో పూడికతీత, చెరు వుల్లో తూముల మరమ్మతులు, గేట్ల నిర్వహణ పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. కీలక అంశాలు లద్నూర్ రిజర్వాయర్ లీకేజీల మరమ్మతు, ఆయకట్టుకు నీటి విడుదల గూర్చి,



చెరువులు మద్దూరు, నర్సాయిపల్లి, సలాక్‌పూర్ పెద్ద చెరువుల్లో నీటి నిల్వ పెంపు.రైతుల సమస్యలు చివరి ఆయకట్టు భూములకు నీరందించేలా కాలువల ఆధునీకరణ.మిషన్ కాకతీయ పెండింగ్ పనులు జూన్ 1లోగా పూర్తి చేయాలని ఆదేశం.ఖరీఫ్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగు నీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం ఫిర్యాదులు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలి అన్నారు.సమావేశంలో వివిధ గ్రామ సర్పంచులు శనిగరం సత్య నారాయణ, దామేర మల్లేశం, ఇట్ట బోయిన కనక చంద్రం, నీరటి శ్రీనివాస్, ఏఈఓలు రాజు కల్పన డీఈ,వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆయకట్టు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి



**వాస్తవం : చందుర్తి**

ముచ్చటగా మూడోసారి భారతదేశ ప్రధానమంత్రిగా ఎంపికైన నరేంద్ర మోడీ ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ పిలుపునిచ్చారు. చందుర్తి మండల కేంద్రంలో శని వారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేందర్ మాట్లాడుతూ... దేశానికి అన్ని సామాజిక వర్గాలకు కేంద్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో అమలు చేశార న్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, చిలుముల హమ్మయ్యచారి, పొంచెట్టి రాకేష్, మొత్కుపల్లి రాజశేఖర్, ఆది రవీందర్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మంత్రి దామోదర్

**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి తమ్ముని కుమారుని పెళ్లికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈపెళ్లికి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ



వీపు పల్లంచన నారాయణ, మెదక్ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు గంగా జగనాథ్, డిబి నాగభూషణం, మాజీ ఎంపీపీ రామా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తోపాటు జోగిపేట కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ఎల్లారెడ్డి పేట మండలం దుమాల గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి స్థిర ప్రతిష్ఠ మహోత్సవంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ హోమం

**వాస్తవం : మద్దూరు**

మండలంలోని లద్నూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ హోమం నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ హోమం జరిపించారు. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం చేశారు. స్వామివారికి సింధూర అభిషేకం, తమలపాకు మాల,వడమాల అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనిదోష నివారణకు,గ్రామంలో సుఖశాంతులు కలగాలని హోమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.పూజల అనంతరం భక్తులకు పంచామృతం,



తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.

# గాలి దుమారం

**దేవుని తండాలో కూలిన గుడిసె**

**తెగిపడ్డ విద్యుత్ వైర్లు ..విరిగిపడ్డ చెట్లు**



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలంలో శనివారం సాయంత్రం గాలి దుమారం రేపింది. ఆకస్మాత్తుగా బలమైన ఈదురుగాలి వ్యాపించగా అస్తవ్యస్తంగా మారింది. చందుర్తి మండలం దేవుని తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈదురుగాలితో గుడిసె కుప్పకూలింది. విద్యుత్తు వైర్లు తెగిలి పడ్డాయి. చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. రాకపోకలు, విద్యుత్ సరఫరా స్తంభించింది. ప్రకృతి ప్రకోపంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రైతులు పండించిన ధాన్యం కుప్పలపై వేసిన కవర్లు లేచి పోయాయి.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వాస్తవం: మాడుగుల**

మండల పరిధిలోని కొలుకులపల్లి గ్రామ శివారులో మాల్ గ్రామానికి చెందిన సూరు యల్లాద్రి,చింతల రంగయ్య, ఇద్దరూ కలిసి టీవీఎస్ జూపిటర్ స్కూటర్ పై కురంపల్లి గ్రామం నుండి మాల్ గ్రామం వైపు వెళ్తుండగా, కొల్కులపల్లి రైస్ మిల్ సమీపంలో వెనుక నుండి హ్యుందాయ్ వెర్నా కారు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం మాల్ గ్రామంలోని లైఫ్ స్టార్ ఆసుపత్రికి తరలించారు.సూరు యల్లాద్రి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యంలో బొంగులూరు సమీపంలో సూరు యాలాద్రి మృతి



చెందినాడు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాడ్గుల సిఐ వేణుగోపాలరావు తెలిపారు.

### సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల

# రూపకల్పనలో జనగణన కీలకం

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జన గణన ప్రక్రియలో అందరు భాగస్వా మ్యులు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరి మ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నా రు. జనగణనపై క్షేత్ర స్థాయి ప్రచారం, అవగాహన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రా రంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కె వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... చాలా సంవత్సరాల తర్వాత భారత దేశంలో జనగణన చేయడం జరుగు తుందని, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధం చిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. స్వీయగణన చేయడానికి ఆదివారం తుది గడువు అని, స్వీయ గణనలో పాల్గొని వివరాల ను స్వయంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇం టింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీని వాసా చారి, మున్సిపల్ కమిషనర్ ఖదీ



ర్ పాషా, జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లక్ష్మీరాజం, స్వప్న, తహసీల్దార్ జయంత్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఎస్ ఓ సంపత్, జనగణన సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ బస్తీకి తాగునీటి సదుపాయం కల్పించాలి

**వాటర్ వర్క్స్ జీఎంను కలిసిన టీఆర్‌పి నాయకులు**



**వాస్తవం: శేర్లింగంపల్లి**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జీఎంను కలిసి వినతి పత్రం సమర్పిం చారు. గత 37 సంవత్సరాలుగా శాంతినగర్ బస్తీ వాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజ లకు తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారు లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజ యలక్ష్మి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, నీల వేణి, రంగమ్మ, లక్ష్మీ, అనిత, పద్మ, యాది, తిరుపతి, వినయ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిపీని సందర్శించిన సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

**వాస్తవం : జైపూర్**

సింగరేణి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీ నల్లపూరి రమేష్ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ పేరం రమేష్ శనివారం ఎస్టిపీని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఇటీవల ఎస్టిపీ బ్రాంచ్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సం ఘం నూతన లైజన్ ఆఫీసర్‌గా ఎన్నికైన వీరబ్రహ్మం (డీజీఎం) ని కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీసీ ఉద్యోగులందరూ జీఎం ఎస్టిపీ ఎం. నరసింహారావుని కలిశారు. కార్య క్రమంలో జీఎం చేతుల మీదుగా లైజన్ ఆఫీసర్‌గా ఎన్నికైన వీరబ్రహ్మంకి నియా మక పత్రాన్ని అందజేసి, శాలువాతో



సత్కరించారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎస్టిపీలో బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం కోసం ప్రత్యేక ఆఫీస్ రూమ్ ఏర్పాటు చేయాల ని కోరగా, జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం బి. శంకర్ , సీనియర్ పర్స నల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , ఎస్టిపీ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్ , జా యింట్ సెక్రెటరీ మెరుగు రాకేశ్ ట్రెజరర్ అరుణ ,కమిటీ సభ్యులు రవి చంద్ర , శ్యామల , నిసరుద్దీన్ , రాజు , రాజేష్, నరేష్ పాల్గొన్నారు.

## శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ భక్తుల పాలాభిషేకం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవా యితీ ప్రకారం భక్తులు స్వామివారికి పాలాభిషేకం నిర్వ హించి ప్రత్యేక హారతులు సమర్పించారు. అనంతరం భక్తులు వేములవాడ ప్రధాన మరియు పట్టణ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేములవాడ మున్సి పల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని భక్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ఆదివారం హైదరాబాద్లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ మహాసభను విజయ వంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీని వాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మైలార్దేవ్పల్లి కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ... ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ హాజరవుతున్న మహాసభకు



నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున తరలివెళ్లి స్వాగతం పలకనున్నామని అన్నారు. మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్య తలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు మోడీ వస్తున్నారని తెలి పారు. ఇందులో భాగంగానే నియోజ కవర్గం, మైలార్దేవ్పల్లి డివిజన్ నుండి 30 బస్సులు, 150 కార్లలో 3000 మందికి పైగా జన సమీకరణతో సభకు బయలుదేరనున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు సమయం కల్లా వాహనాల వద్ద కు చేరుకొని సభకు బయలుదేరాలని నాయకులకు, కార్యకర్తలకు సూచిం చారు. అదేవిధంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికె జనార్దన్, బబ్లు, ఎల్వీ రెడ్డి, పృథ్వీరాజ్, రామకృష్ణ, కృష్ణ జయంతి, అంజమ్మ, షకీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమంపై అవగాహన కార్యక్రమం



**వాస్తవం : ఇల్లంతకుంట,మే 09**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ చెరువు వద్ద రైతు వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో రైతులకు ఉపయోగపడే పలు అంశాలపై అవగా హన కల్పించారు. ముఖ్యంగా చెరువుల పరిరక్షణ, గ్రామాభి వృద్ధి, వ్యవసాయానికి నీటి వనరుల ప్రాధాన్యతపై చర్చిం చారు. కార్యక్రమంలో ఫిషరీ చైర్మన్ చొప్ప రామచంద్రం, మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు, ఇరిగేషన్ శాఖ ఏఈలు రాధిక, దిలీప్ పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

**అత్తమామలే చంపారని బంధువుల ఆరోపణ**

**ఆసుపత్రి ఎదుట ఆందోళన**

**వాస్తవం : వేములవాడ**





వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి గ్రామంలో దివ్య (25) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని సమాచారం వెలువడగా అత్తమామలే ఉరివేసి హత్య చేశారని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఎదుట ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం మెట్లచిట్టాపురం గ్రామానికి చెందిన గుగులోతు దివ్యకు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన గుగ్లోతు వినోద్‌తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. ఉపాధి నిమిత్తం భర్త వినోద్ 16 నెలల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దివ్య కొద్ది రోజులుగా తల్లిగారింట్లో ఉంటుండగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఆమె తండ్రి నూకలమర్రి గ్రామంలోని ఇంటి వద్ద దింపి వెళ్లినట్లు సమాచారం. అనంతరం కొద్దిసేపటికే ఆమె ఇంట్లో దూలానికి ఉరివేసుకుని కనిపించినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఇది ఆత్మహత్య కాదని, అత్తమామలే దివ్యను హత్య చేసి ఉరివేసినట్లు చిత్రీకరిస్తున్నారని మృతురాలి బంధువులు ఆరోపిస్తూ వేములవాడ ఏరియా ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

**37 సర్కిల్**

**నూతన డిప్యూటీ కమిషనర్‌గా**

## ఉమా జంధ్యాల

**వాస్తవం : జూబ్లీహిల్స్**



జిహెచ్ఎంసి సర్కిల్ 37 బోరబండ( బ్లీహిల్స్ నియోజకవర్గం)కు నూతన డిప్యూటీ కమిష నర్‌గా ఉమా జంధ్యాల పదవీ బాధ్యతలు చేపట్టారు. బోరబండ సర్కిల్ ఏర్పాటు అయిన తర్వాత రెండవ డిప్యూటీ కమిషనర్‌గా ఉమా జంధ్యాల పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

## పేద విద్యార్థికి మాస్ చేయూత



**వాస్తవం : వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎర్ర యాకయ్య-కలమ్మల రెండో కుమారుడు ఎర్ర ఉదయ్ కిరణ్ సి.బి.ఐ.టి హైదరాబాద్‌లో బి.టెక్ ఈ.సి.ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు తనకి ఫీజు నిమిత్తం 15000 వేల రూపాయలను అందజేసిన మహా అది సేవ సంస్థ ప్రతినిధులు డా,సినపెల్లి విక్రమ్ కుమార్,చేరుపెల్లి శివ శంకర్, గాయాల సుమన్, జోగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ మండలంలో విద్యా వారోత్సవాలు

**ఎంఈఓ శంకర్ రాథోడ్**

**వాస్తవం : రాజేంద్రనగర్**



రాజేంద్రనగర్ మండలంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి కే. శంకర్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఈ విద్యా వారోత్సవాలు జరగనున్నాయన్నారు. 11వ తేదీ ఫౌండేషన్ డే కార్యక్రమాలు ఉంటాయన్నారు. 12వ తేదీ పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల కోసం రివిజన్ కార్యక్రమాలు జరుగుతాయని సూచించారు. 13 న నియోజకవర్గస్థాయిలో పాఠశాల విద్యా నిర్వహణపై నిర్వహించే సదస్సులో సర్పంచులు పాల్గొంటారని పేర్కొన్నారు. 14, 15న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, గ్రంథాలయ నిర్వహణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 16వ తేదీన ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు ఉండగా, 17న విద్యార్థుల విజయోత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు.

## పోచ్చమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం

**అందజేసిన శుభనందిని ఛైర్మన్**



**వాస్తవం :వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ నిర్వహించిన కొత్తపల్లి గ్రామస్తులు. అనంతరం పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి శుభనందిని సంస్థల వ్యవస్థాపకులు కొడగాని కవిత రాంబాబు 1,00,000 ఒక లక్ష రూపాయలు విరాళంగా శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ కమ్మగోని సుధాకర్‌కి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా,ఉప సర్పంచ్ సోల్తీ రాంబాబు , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విబి జి రామ్ జిని రద్దు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**

**వాస్తవం : అడ్డగూడూరు :**



కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కొత్తగా తెచ్చిన వి బి రామ్ జి బిల్లును రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అడ్డగూడూర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ మండల కార్యదర్శి వళ్ళంభట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో బొల్లు యాదగిరి మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి చట్టానికి విబి-జి రామ్ జి పేరు రద్దు చేసి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు పని చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతూ ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబు కార్డుల కోసం దర ఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని, అనేక మంది పని లేక జాబు కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబు కార్డు ఇచ్చి పని కల్పించాలని కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన అడ్డగూడూరు మండల కమిటీని 14 మందితో ఎన్ను కున్నారు. మండల అధ్య క్షులుగా కొరిమేల నర్సిరెడ్డి, మండల కార్యద ర్శిగా వళ్ళంభట్ల శ్రీనివాసరావు ఎన్నికై నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాచ కొండ రాములమ్మ, సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మనుపాటి బిక్షం, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్



**వాస్తవం: కోనరావుపేట:** బైక్ దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి తెలిపారు.25.01.2026 న కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన నాలుక శంకర్‌ని అదే గ్రామానికి చెందిన సందు సాయి (24) లిఫ్ట్ ఇవ్వగా, బావుసాయిపేట గ్రామంలో మొబైల్ షాప్‌కి పోయి తిరిగి వచ్చేసరికి, తన టిఎస్23 డి 3211 రూ.30,000 విలువైన ద్విచక్ర వాహనాన్ని దొంగతనం చేసి పారిపోగా శనివారం తనిఖీ చేస్తుండగా సందు సాయి కుమార్ దొంగలించిన ద్విచక్ర వాహనంతో వేములవాడ వైపుకు వెళుతుండగా పట్టుకొని, బైక్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లుగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# గిల్-సుదర్శన్ షో

**గుజరాత్‌కు వరుసగా నాలుగో విజయం**

**దంచికొట్టిన గిల్.. రషీద్ మ్యాజిక్**

**77 పరుగుల తేడాతో ఓడిన రాజస్థాన్**

**జైపూర్:** ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారిన దశలో గుజరాత్ టైటాన్స్ (జీటీ) టాప్ గేరులో దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84) మెరు పు బ్యాటింగ్‌కు తోడు రషీద్ ఖాన్ (4/33) స్పిన్ మ్యాజిక్ చేయ దంతో వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలిచి రెండో ప్లేస్‌కు దూసుకొచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 77 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. గిల్, సాయి సుదర్శన్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో55) ఫిఫ్టీలతో రాణించడంతో తొలుత జీటీ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. ఛేజింగ్‌లో రాయల్స్ 16.3 ఓవర్లలో152కే ఆలౌటై ఐదో ఓటమి మూటగట్టుకుంది. జడేజా (25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), వైభవ్ సూర్యవంశీ (16 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 36) పోరాడారు. హోల్డర్ (3/12) మూడు వికెట్లు తీశాడు. రషీద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.ఓపెనర్లు సుదర్శన్- గిల్ పవర్ ప్లేలో దంచికొట్టడంతో టైటాన్స్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆర్చర్ వేసిన తొలి ఓవర్లోనే నాలుగు వైడ్స్, నోబాల్‌తో కలుపుకుని 18 రన్స్ టైటాన్స్ ఖాతాలో చేరాయి. బ్రిజేష్ రెండో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో బాదుడుకు శ్రీకారం చుట్టిన సాయి.. ఆ వెంటనే దేశ్‌పాండేనూ అలాగే శిక్షించాడు. ఆర్చర్ ఐదో ఓవర్లో 4, 6, 4తో గిల్ సైతం జోరందుకోవడంతో పవర్ ప్లేలో జీటీ 82/0తో పటిష్ట స్థితిలో నిలిచింది. 30 బంతుల్లో సాయి అర్ధ శతకం పూర్తవగా.. పదో ఓవర్లో సింగిల్‌తో గిల్ కూడా ఈ సీజన్‌లో నాలుగో హాఫ్ సెంచరీ సాధించాడు.అయితే ఇదే ఓవర్లో సాయి.. లాంగాన్‌లో ఆర్చర్‌కు క్యాచ్ ఇవ్వడంతో 118 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్‌డౌన్‌లో వచ్చి సిక్స్, ఫోర్‌తో టచ్‌లో కనిపించిన బట్లర్ (13)ను జడేజా వెనక్కి పంపాడు. అయినా సుందర్ (37 నాటౌట్)తో కలిసి మరింత ధాటిగా ఆడేందుకు యత్నించిన గిల్.. చూడచక్కని షాట్లతో అలరించినా బ్రిజేష్ 17వ ఓవర్లో తుషార్‌కు క్యాచ్ ఇవ్వడంతో టైటాన్స్ స్పీడు తగ్గింది. ఒకదశలో 250 ప్లస్ స్కోరు చేస్తుందనుకున్న ఆ జట్టు.. ఆఖర్లో తడబడ్డా సుందర్, తెవాటియా (14 నాటౌట్) మెరుపులతో భారీ లక్ష్యాన్ని ఉంచింది.ఛేదనలో ఎప్పట్లాగే సూర్యవంశీ బ్యాట్‌కు పనిచెప్పడటంతో రాయల్స్ ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. ఆ సీజన్‌లో నాలుగోసారి సిక్స్‌తో ఖాతా తెరిచిన ఈ వండర్ కిడ్.. సిరాజ్, రబాడ బౌలింగ్‌లో భారీ షాట్లతో అలరించాడు. కానీ, మూడో ఓవర్లో సిరాజ్ వేసిన బౌన్సర్‌ను ఆడబోయి ఫైన్ లెగ్ వద్ద అర్షద్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే రబాడ.. స్టాండిన్ కెప్టెన్ జైస్వాల్ (3)ను ఔట్ చేయగా హెట్‌మయర్ (6) సైతం నిరాశపరిచాడు. జురెల్ (24).. సిరాజ్ ఐదో ఓవర్లో 6, 4, 6, 6తో 22 రన్స్ రాబట్టడంతో ఆ జట్టు ఛేదన దిశగా సాగుతున్నట్టే కనిపించింది.కానీ 8వ ఓవర్లో బౌలింగ్‌కు దిగిన రషీద్ మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. జురెల్‌తో పాటు హార్డ్ హిట్టర్ ఫెరీరా (4)నూ క్లీన్‌బౌల్డ్ చేసి రాయల్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. తన తర్వాతి ఓవర్లో శుభం దూబే (15)ను కూడా బౌల్డ్ చేసిన రషీద్.. ఒంటరిపోరాటం చేస్తున్న జడేజాను ఏడో వికెట్‌గా ఎల్బీ చేయడంతో రాయల్స్ ఓటమి ఖాయమైంది. హోల్డర్ మిగిలిన ముగ్గురి పని పట్టాడు.టీ20 క్రికెట్‌లో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా, ఈ ఘనత సాధించిన పిన్న వయస్కుడిగా 15 ఏళ్ల సూర్యవంశీ రికార్డులకెక్కాడు. 515 బంతుల్లో అతను ఈ మార్కు అందుకొని కరణ్‌బీర్ సింగ్ (813 బంతులు) రికార్డు బ్రేక్ చేశాడు.





**ఐపీఎల్ పాయింట్ల పట్టిక**

| జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| హైదరాబాద్ | 11 | 7 | 4 | 0 | 14 | 0.73 |
| గుజరాత్ | 11 | 7 | 4 | 0 | 14 | 0.22 |
| పంజాబ్ | 10 | 6 | 3 | 1 | 13 | 0.87 |
| బెంగళూరు | 10 | 6 | 4 | 0 | 12 | 1.24 |
| రాజస్థాన్ | 11 | 6 | 5 | 0 | 12 | 0.08 |
| చెన్నై | 10 | 5 | 5 | 0 | 10 | 0.15 |
| కోల్‌కతా | 10 | 4 | 5 | 1 | 9 | -0.16 |
| ఢిల్లీ | 11 | 4 | 7 | 0 | 8 | -1.15 |
| ముంబై | 10 | 3 | 7 | 0 | 6 | -0.64 |
| లక్నో | 10 | 3 | 7 | 0 | 6 | -0.94 |

నోట్: ఆ:ఆడినవి, గె:గెలిచినవి, ఓ: ఓడినవి, పా: పాయింట్లు, ర.రే: రన్‌రేట్, ఫ.తే:ఫలితం తేలనివి

# తొలగిన అనిశ్చితి

**●టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అనుమతి**

**●సీఎంగా విజయ్.. క్యాబినెట్‌లో తొమ్మిది మంది**

**●కాంగ్రెస్‌కు పెద్దపీట.. 3 మంత్రి పదవులు**

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వం ఏర్పాటు విషయంలో తలెత్తిన అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. అత్యధిక స్థానాల్లో గెలిచిన విజయ్ టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. దీంతో విజయ్ ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. నేటి ఉదయం 10 గంటలకు నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.టీవీకే మంత్రివర్గంలో కాంగ్రెస్‌కు పెద్దపీట వేయనున్నట్టు తెలుస్తోంది. ఆ పార్టీకి చెందిన ఐదుగురిలో ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు సమాచారం. మంత్రివర్గంలో సెంగోట్టియన్, ఆధవ్ అర్జున,




ఆనంద్, అరుణ్ రాజ్, నిర్మల్ కుమార్, రాజ్‌మోహన్‌లకు చోటు కల్పించనున్నారు. తదుపరి మంత్రివర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు చెందిన మరికొందరిని క్యాబినెట్‌లో తీసుకుంటారని తెలుస్తోంది.ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో గెలిచినప్పటికీ రెండు చోట్ల విజయ్ గెలవడంతో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. దీంతో టీవీకే బలం 107కు చేరింది. టీవీకేకు కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2) మద్దతు ప్రకటించడంతో మెజారిటీకి అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల బలం ఆ పార్టీకి సమకూరింది. అయితే చివరి నిమిషంలో ఐయూఎంఎల్ సైతం టీవీకేకు బేషరతుగా మద్దతు ప్రకటించింది. ఆ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేల బలం ఉంది. దీంతో 234 మంది సభ్యుల తమిళనాడు అసెంబ్లీలో టీవీకే బలం 120కి చేరింది. కాగా, మూడ్రోజుల్లోగా అసెంబ్లీలో టీవీకే బలనిరూపణ చేసుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది.

# కన్నుల పండువగా రంగనాథ స్వామి రథోత్సవం



**హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**వాస్తవం : అందోల్**

అందోల్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి రథోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై పాల్గొన్నారు.శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం రంగురంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండుగగా సాగింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. భక్తులతో పాటు శ్రీ రంగనాథ స్వామి నామస్మరణ చేసుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# బండికి ట్రబుల్

## కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు



## ప్రధాని పర్యటన వేళ చిక్కుల్లో సంజయ్

- ఉజ్వల భవిష్యత్‌కు సన్ స్ట్రోక్
- ఆదిలోనే కట్టడి చేస్తే బాగుండేది
- ప్రధాని మోడీ పర్యటనలో బండిని పక్కనపెడతారా?
- ఇరకాటంలో కమలనాథులు
- మౌనంగా ప్రధాన మీడియా
- ప్రేక్షకపాత్రలో అధికార పక్షం

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన వేళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనూహ్యంగా చిక్కుల్లో చిక్కారు.తన కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదుకావడంతో బండికి తలనొప్పిగా మారింది.తెలంగాణ బీజేపీలో బలమైన నాయకుడిగా, జనాల్లో మంచి ఆదరణ ఉన్న బండి సంజయ్ తన కుమారుడి వ్యవహారంలో మాత్రం సర్వత్రా విమర్శలపాలవుతున్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సందర్భంలో ముఖ్యమంత్రిగా బండికే మొదటి ప్రాధాన్యత ఉంటుందనే చర్చ జనాల్లో జోరుగా నడుస్తున్న వేళ కుమారుడు ఓ మైనర్‌ని ప్రేమ పేరుతో మోసం చేశాడని పోక్సో కేసు నమోదవ్వడం బండికి రాజకీయంగా తీరని నష్టమే.**




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన వేళ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనూహ్యంగా చిక్కుల్లో చిక్కారు.తన కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడంతో బండికి తలనొప్పిగా మారింది.తెలంగాణ బీజేపీలో బలమైన నాయకుడిగా, జనాల్లో మంచి ఆదరణ ఉన్న బండి సంజయ్ తన కుమారుడి వ్యవహారంలో మాత్రం సర్వత్రా విమర్శలపాలవుతున్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సందర్భంలో ముఖ్యమంత్రిగా బండికే మొదటి ప్రాధాన్యత ఉంటుందనే చర్చ జనాల్లో జోరుగా నడుస్తున్న వేళ కుమారుడు ఓ మైనర్‌ని ప్రేమ పేరుతో మోసం చేశాడని పోక్సో కేసు నమోదవ్వడం బండికి రాజకీయంగా తీరని నష్టమే. ఓ బాలిక వ్యవహారంలో పోక్సో కేసు దాకా తెచ్చుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయిభగీరథ్ తీరు మొదటినుంచీ వివాదాస్పదంగా ఉండే దని తెలుస్తున్నది. తన తండ్రి అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని తాను చదువుకున్న సమయంలో కళాశాలలో అనేక వివాదాలకు నిలయంగా మారారనే ఆరోపణలు ఉన్నాయి. 2023 జనవరిలో మహీంద్ర యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు ఓ జూనియర్ విద్యార్థిని భగీరథ్ ర్యాగింగ్ చేసిన ఓ వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయింది.ఆ వీడియోలో భగీరథ్ కొందరు విద్యార్థులను నోటికొచ్చినట్టు తిడుతూ, కాళ్లతో తన్నుతూ చేసిన హంగామా అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ఎట్టకేలకు దుండిగల్ పోలీసులు అప్పట్లో బండి సాయిభగీరథ్‌పై ఐపీసీ 341, 323, 504, 506, 34 సెక్షన్లతో పాటు ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధక చట్టం-1997లోని సెక్షన్-4 కింద కేసు నమోదు చేశారు. ఆ ఘటనపై అప్పట్లో యూనివర్సిటీ వర్గాలు సైతం అంతర్గత విచారణ జరిపి భగీరథ్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు సంజయ్‌కు తలనొప్పి తెచ్చిపెట్టింది. 2023 మార్చిలో తెలంగాణ హైకోర్టు భగీరథ్ సస్పెన్షన్‌పై స్టే ఇచ్చింది. అనంతరం దాడికి గురైన బాధిత విద్యార్థి సైతం తనకు భగీరథ్‌పై ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని, నిందితుడిని క్షమిస్తున్నట్టు పేర్కొంటూ ఇరువర్గాలు లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడంతో ఈ కేసుకు తెరపడింది.తాజాగా సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం మరోసారి కలకలం సృష్టించింది.మొదట్లోనే కుమారుడు సాయి భగీరథ్‌ని కట్టడి చేసి ఉండి ఉంటే ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న బండి సంజయ్‌కి ఇప్పుడు ఈ ఇబ్బందికర పరిస్థితిని తెచ్చిపెట్టింది.గతంలో కూడా అనేకమంది రాజకీయ నాయకులు ఇలా కుమారులు,కుమార్తెలు, బంధువుల మితిమీరిన చేష్టలతో తమ రాజకీయ భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకున్న ఉదంతాలు దేశ రాజకీయ చరిత్రలో అనేకం ఉన్నాయి.ఆ కోవలో ఇప్పుడు బండి సంజయ్ చేరిపోయారనే ప్రచారం ఉంది.అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన వేళనే ఈ ఉదంతం బయటకి రావడం వెనక ఉద్దేశ్యపూర్వక లక్ష్యాలు ఉన్నాయనే గుసగుసలు విన్పిస్తున్నాయి.రాష్ట్ర బీజేపీలో కుమ్ములాటలున్నాయి.బండి సంజయ్‌ని విభేదించే వర్గం కూడా ఉంది.ప్రతిపక్షాలతోపాటు స్వపక్షంలోనే కొన్ని వర్గాలు బండి సంజయ్‌కి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో తీవ్రమైన ప్రచారం చేస్తున్నట్లుగా తెలుస్తోంది.అయితే ఆశ్చర్యకరంగా చీమచిటుక్కుమన్నా చెలరేగిపోయే ప్రధాన మీడియా బండి సంజయ్ కుమారుడి వ్యవహారంలో మౌనంగా ఉండటం గమనార్హం.అదేవిధంగా అధికార పక్షం కాంగ్రెస్ కూడా ఈ వ్యవహారంలో ప్రేక్షకపాత్ర వహిస్తోంది. తప్పు చేస్తే కుమారుడిని శిక్షించాలే తప్ప తండ్రిని టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసం అని అనే వాదన కూడా విన్పిస్తోంది.అయితే తండ్రి మంత్రి హోదాలో ఉన్నారు కాబట్టే కుమారుడు చెలరేగిపోయాడనే ఆరోపణలు వస్తున్నాయి. అందుకే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి నుంచి బండిని తప్పించాలనే డిమాండ్‌ని కొందరు చేస్తున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన వేళ బండి వ్యవహారం ఆ పార్టీకి తలనొప్పిగానే మారింది.నేడు జరగబోయే మోడీ సభకు బండి సంజయ్‌ని దూరంగా ఉంచారనే ప్రచారం కూడా జరుగుతోంది.ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా..ఈ విషయంలో తప్పు ఎవరిది ఉన్నా చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే.అందుకే బండి సంజయ్ అయినా ఇంకొకరైనా మినహాయింపు ఉండరాదు.అదే విషయం బండి సంజయ్ నోటి నుంచి కూడా రావాలి.ఎందుకంటే రాష్ట్రంలో అత్యంత ప్రభావశీలురైన రాజకీయ నేతల్లో బండి సంజయ్ కూడా ఒకరు.ఆయనకు ప్రజల్లో,పార్టీ క్యాడర్‌లో మంచి ఆదరణ ఉంది.అధికార పక్షంపై బలమైన గొంతు విన్పించారు.ఇప్పుడు అదే గొంతు మూగబోరాదు.ఏది ఏమైనప్పటికీ ఇప్పుడు కుమారుడి వ్యవహారంలో బండి సంజయ్ ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది.ఈ వ్యవహారంపై కమలం పార్టీ ఇంతవరకూ అధికారికంగా స్పందించలేదు.అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రధాని పర్యటనలో ఏం జరుగుతుందోననే ఆసక్తి సర్వత్రా ఉంది.ఏది ఏమైనప్పటికీ రాజకీయాల్లో రాణించాలనుకునేవారు ఇంటా బయట వివాదాలను కొనితెచ్చుకోరాదు. గతంలో అనేక సంఘటనలు జరిగినా ఇంకా నేతలు గుణపాఠం నేర్చుకోవడం లేదు.ఇప్పుడు కుమారుడి స్ట్రోక్ సంజయ్‌కి ఏమేర తగులుతుందో చూడాలి. ఈ అంశాన్ని ఇప్పుడు అటు ప్రతిపక్షం,ఇటు స్వపక్షంలో కొందరికి అస్త్రంగా మారింది.

........

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**

# దళిత క్రైస్తవుల హక్కులకు సంపూర్ణ మద్దతు

### 'ప్రొఫెసర్ కోదండరామ్'

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:** ఎల్బీనగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. వక్తగా హాజరైన జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. ఆర్టికల్ 25 ప్రకారం ఏ పౌరుడైనా ఏ మతాన్నైనా స్వీకరించవచ్చని, కులం మారదని స్పష్టం చేశారు. ఈ ఆర్డర్ విషయంలో తమ మద్దతు ఉంటుందని తెలిపారు.బిషప్ విల్సన్ సింగం మాట్లాడుతూ.. క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసేలా ఈ ఆర్డర్ ఉందని, తక్షణమే పార్లమెంటులో బిల్లు పెట్టి సవరించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులు, ఎస్సీలు మతం మారడం వల్లే ఈ సమస్యలు వచ్చాయని, క్రైస్తవ లోకం గమనిస్తోందన్నారు. హైకోర్టు అడ్వకేట్ యాదాల కిషోర్ బాబు మాట్లాడుతూ.. ఆర్టికల్ 14, 15, 25 రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవాలని, ఒక చేత రాజ్యాంగం, మరో చేత బైబిల్ పట్టుకొని దైవికంగా ఎదుగుతూ హక్కులు



సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గ క్రైస్తవులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రతి విషయంలో అండగా ఉంటానని, పార్టీ పక్షాన కూడా మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఓఎస్ఎస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ.. క్రైస్తవులు ఇప్పటికైనా ఒక తాటిపైకి రావాలని, ఈ ఆర్డర్ వల్ల క్రైస్తవ లోకమంతా ఏకమయ్యే సమయం వచ్చిందని, ఐక్యతతో హక్కులు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ డిస్ట్రిక్ సొసైటీ అధ్యక్షులు రెవరెండ్ గంధం అరుణ్ అధ్యక్షత వహించగా, జనరల్ సెక్రెటరీ ఎమ్మెస్ రాజు, ట్రెజరర్ బాబ్రెల్ పాల్, చైర్మన్ బి వినయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్ సాల్మన్ రాజు, అధ్యక్షులు ఇసంపల్లి అబ్రహం, జాయింట్ సెక్రెటరీలు విజయ్ కుమార్, జన్ను తామస్, బొక్క రంజిత్ పాల్గొన్నారు.